జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 6 | నవంబర్ | 2025 • పేజీలు : 6



## అన్నవరం సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు



**ఇల్లందు, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యదేవుని సన్నిధిలో బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య- లక్ష్మి దంపతులు, మడుగు సాంబమూర్తి- వెంకటలక్ష్మి దంపతులు, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, చిట్టి బాబు లు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో ఉన్న స్వామి వారిని వారంతా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సత్యనారాయణ స్వామిని వేడుకున్నారు.



2 లో..

# ఇదేమి మంత్రం...
# లారీలు మాయం..!?

- ఫారెస్ట్ అధికారుల మర్మం కనిపించని కలప లారీలు....!
- రాజీ కుదిరేందా.....?
- రాష్ట్రం దాటించారా.....?
- రికార్డులో నమోదు చేయకపోవడానికి కారణాలేంటి......?
- అధికారుల సందీ కుదిరిందా..?
- బంజార చెక్పోస్ట్ నుంచి పాల్వంచకు తరలింపు కలప లారీలు.
- ఒక రోజు తర్వాత కానరాని వైనం.
- పాల్వంచకు తరలించడం వెనుక ఆంతర్యం ఏంటి..
- అధికారులు సమాధానాలలో పొంతనలేదు.



## నడిరోడ్డుపై గుంతలు
## ప్రయాణికుల అవస్థలు

- రోడ్డుపై ఎర్ర జెండా పాతి ప్రయాణికులకు సూచన..
- తూతూ మంత్రంగా మరమ్మతులు

**నేషనల్ హైవే ఎన్ ఎస్ 930పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి పరిధి లోని బోడ్ క్రాస్ రోడ్ సెంటర్, ఇల్లందు నుంచి కొత్తగూడెం ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.**

**టేకులపల్లి, నవంబర్05, ప్రజాజ్యోతి:** నేషనల్ హైవే ఎన్ హెచ్ 930పీ టేకులపల్లి మండలం పరిధిలోని బోడు క్రాస్ రోడ్ సెంటర్,ఇల్లందు నుంచి కొత్తగూడెం ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రయాణి కులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. టేకులపల్లి మండల కేంద్రం లోని బోడ్ క్రాస్ రోడ్ సమీపం లో ఎర్రజెండా పార్టీ ప్రయాణి కుల సూచన బోర్డుగా ఏర్పాటు చేశారు. తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత పరిష్కారం

మిగతా 2 లో...

## సరిహద్దు మార్గాల్లో
## గంజాయి రవాణాపై నిఘా

- 51.900 కిలోల సీజ్



**భద్రాచలం ,నవంబర్ 5, ప్రజాజ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల రవాణాపై నిఘా పెంపులో భాగంగా ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ శ్రీ శానవాస్ కాసిం, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నవంబర్ 4 నుండి 8 వరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్–ఒడిశా–ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దు మార్గమైన భద్రాచలం ప్రాంతంలో గంజాయి రవాణాను అడ్డుకునేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ఫోర్స్ మెంట్ బృందం

మిగతా 2 లో...





నేటి విచారణ కీలకం

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
# భవిష్యత్ పై ఉత్కంఠ

**భద్రాచలం , నవంబర్ 5, ప్రజాజ్యోతి :** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రాజకీయ భవిష్యత్తు ఏ దిశలో పయనించనుందన్న దానిపై ఆసక్తికర చర్చ సాగుతోంది.స్పీకర్ ఎదుట నవంబర్ 6న (ఈరోజు) ఆయన విచారణకు హాజరుకానుండటంతో, ఆయన ఇవ్వబోయే వివరణ కీలకంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ సమావేశాల్లో చురుకుగా పాల్గొనడం, ప్రభుత్వ కార్యక్రమాల్లో యాక్టివ్ గా కనిపించడం

మిగతా 2 లో...

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భవిష్యత్ పై ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి...)


ఆయన రాజకీయ నిర్ణయాలపై సందేహాలను రేకెత్తిస్తోంది. తెల్లం వెంకట్రావు మాత్రం "ఇవి అన్నీ భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం మాత్రమే" చేస్తున్నానని స్పష్టం చేసినప్పటికీ, బీఆర్ఎస్ వర్గాలు మాత్రం ఇది పార్టీ వ్యతిరేక చర్యలకు సంకేతంగా అభిప్రాయపడుతున్నారు .ఇదే సమయంలో, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారన్న ఆరోపణలపై స్పీకర్ ఎదుట జరుగుతున్న విచారణ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో, విచారణ వేగం పుంజుకుంది.తెల్లం వెంకట్రావు విచారణలో ఏ వివరణ ఇస్తారు? ఆయన ఎమ్మెల్యే పదవి నిలుస్తుందా? లేక అనర్హత వేటు పడుతోందా ? అన్న ప్రశ్నల చుట్టూ రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ వర్గాలు ఆయనకు మద్దతు పలుకుతుండగా, బీఆర్ఎస్ వర్గాలు మాత్రం తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం పదవి కోల్పోయినా, కాంగ్రెస్‌లో ఆయనకు కీలక స్థానమొకటి దక్కే అవకాశం ఉంది.దీని దృష్ట్యా తెల్లం వెంకట్రావు రాజకీయ లెక్కలు మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భద్రాచలం ప్రజలు మాత్రం "అభివృద్ధి నిలిచిపోతుందేమో", "జిల్లాలో రాజకీయ అస్థిరత వస్తుందేమో" అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి తెల్లం వెంకట్రావు తీసుకోబోయే నిర్ణయమే ఆయన రాజకీయ భవిష్యత్తుకే కాకుండా, భద్రాచలం రాజకీయ ప్రగతికి టర్నింగ్ పాయింట్‌గా నిలవనుంది.

## సరిహద్దు మార్గాల్లో గంజాయి రవాణాపై నిఘా

(మొదటి పేజీ తరువాయి...)

విస్తృత నిఘా పెట్టింది. జిల్లా ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ హెడ్ శ్రీ జి. గణేష్, అసిస్టెంట్ కమిషనర్, మరియు డిప్యూటీ కమిషనర్ శ్రీ జి. జనార్దన్ రెడ్డి గారి పర్యవేక్షణలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ కె. తిరుపతి, ఎస్సై శ్రీహరి రావు ఆధ్వర్యంలోని బృందం కూనవరం రోడ్డులోని ప్రాంతీయ రవాణా కార్యాలయం ఎదుట వాహన తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీల్లో కేరళ రాష్ట్రానికి చెందిన నజీర్ పుతియా వేటిల్, జకరియా పారాయిల్ టాటా పంచ్ కారులో అక్రమంగా 30.600 కిలోల ఎండు గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. వారి వద్ద మూడు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.అంతేకాక, మరో వ్యక్తి కె. రవి (పరారీలో ఉన్నాడు) యమహా బైక్ పై 21.300 కిలోల గంజాయి రవాణా చేస్తూ ఆపరేషన్ ను గమనించి వాహనం, గంజాయి వదిలేసి పరారయ్యాడు.మొత్తం 51.900 కిలోల గంజాయి స్వాధీనం చేసినట్లు ఎస్సై శ్రీహరి రావు తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది బాలు, సుధీర్, హరీష్, వెంకట్, హనుమంతరావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు. సంబంధిత కేసు తదుపరి విచారణను భద్రాచలం పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ శ్రీమతి రహీమునిస బేగం చేపడుతున్నట్లు పేర్కొన్నారు

## నడిరోడ్డుపై గుంతలు ప్రయాణికుల అవస్థలు...



(మొదటి పేజీ తరువాయి...)

చూపాలని పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ తెలిపారు. అస్తవ్యస్తంగా ఉండటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.టేకులపల్లి మండలం నుంచి ఇల్లందు వైపు కొత్తగూడెం వైపు రోడ్డుపై ఉన్న గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపు కుంటున్నారు. వర్షాలు పడగానే మళ్లీ గుంతలు పడటం పరిపాటిగా మారుతోంది.గుంతల్లో రెడీమిక్స్ వేసి మమా అనిపిస్తున్నారు.నాలుగు రోజులు తిరగకుండానే సమస్య మొదటికొస్తుంది. చిన్నపాటి వర్షానికే గుంతల్లోకి నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందిగా ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైనా అధికారులు రోడ్డుపై పది మీటర్ల దూరం వరకు ప్యాచ్ వర్కులు చేసినా కానీ ప్రమాదాలను నివారించ డానికి నేషనల్ హైవే 930 పీ శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇదేమి మంత్రం... లారీలు మాయం..!?

**• ఫారెస్ట్ అధికారుల మర్మం కనిపించని కలప లారీలు....! • రాజీ కుదిరేందా.....? • రాష్ట్రం దాటించారా.....? • రికార్డులో నమోదు చేయకపోవడానికి కారణాలేంటి......? • అధికారుల సందీ కుదిరిందా..? • బంజార చెక్పోస్ట్ నుంచి పాల్వంచకు తరలింపు కలప లారీలు. • ఒక రోజు తర్వాత కానరాని వైనం. • పాల్వంచకు తరలించడం వెనుక ఆంతర్యం ఏంటి.. • అధికారులు సమాధానాలలో పొంతనలేదు.**

**పాల్వంచ(రూరల్),నవంబర్ 05 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల పరిధిలోని బంజర చెక్పోస్ట్ దగ్గర వేరే రాష్ట్రాల నుండి వస్తున్న కలప లారీలు అధికారులు ఆపడం జరిగింది.సరైన పత్రాలు లేకుండా కలపతో వచ్చే లారీలను సంబంధిత అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేసి వాటి పత్రాలు అనుమతులు ఉన్న తర్వాతనే పంపిస్తారు.ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న లారీలను ఆపిన ఫారెస్ట్ చెక్ పోస్ట్ సిబ్బంది సరైన పత్రాలు లేవని పరిశీలించాలని, దాదాపు ఐదు గంటల వరకు అక్కడే ఉంచి ఆ తర్వాత లారీలను పాల్వంచకి తరచారు.. లారీలను ఒక్కరోజు ఆఫీసు బయట వుంచి రికార్డుల సైతం మెయింటైన్ చేయకుండా బయట నుంచి బయటికి పంపించేశారు. అసలు ఏం జరిగిందని? తమ పరిధిలో లేని చెక్ పోస్ట్ నుంచి లారీలను తీసుకురావడానికి గల కారణాలు ఏమిటిని? ఇదంతా అధికారులు కుమ్మక్కై చేశారా..? ప్రభుత్వ ఆదాయానికి చేరాల్సిన సొమ్ము ను తమ జేబులో వేసుకొని దర్జాగా తిరుగుతున్నారా..? అని ప్రజల్లో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆ చెక్ పోస్ట్ లో లేడీ అధికారి ఉన్నారు...అయినా కానీ వారి పరిధిలో అదుపులోకి తీసుకున్న కలపతో ఉన్న లారీలను అక్కడి నుంచి పాల్వంచకు తరలించడం వెనుక......ఒక లేడీ డీఆర్ఓ నలుగురు బీట్ ఆఫీసర్లు ఉన్నా,కానీ అక్కడి నుంచి అధికారి బంజార చెక్ పోస్ట్ కు వెళ్లి అక్కడ ఉన్న లారీలను అనాధికారికంగా పాలవంచకు తరలించడం వెనుక గల కారణం ఏమిటి...... స్థలం సరిపడా లేదంటూ డివిజన్ రేంజ్ కార్యాలయంలో పెడతామని తీసుకెళ్లడం, ఇదంతా పలు అనుమానాలకు తావిస్తోంది. మూడు లారీలు పెట్టడానికి స్థలం సరిపోదు అంటూ,కుంటి సాకులు చూపించి గేటు వద్దనే వుంచి అధికారులందరూ ఉద్దేశ ప్రకారమే బయటికి పంపించేశారని,అసలు సరైన ఆదారాలు పత్రాలు లేని లారీలు మూడు రోజుల తర్వాత వెళ్లడానికి కారణం ఏంటని, సంబంధిత లారీల నుంచి ముడుపులు తీసుకున్నట్లు ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### అధికారుల సమాధానాలలో పొంతనలులేవు ......

ఈ విషయాలపై సంబంధిత అధికారులను ఒక్కొక్కరిని వివరణ కోరగా,ప్రతి ఒక్కరు పొంతనలు లేని సమాధానాలు చెప్పారు.ఓ అధికారిని అడిగితే తీసుకొచ్చిన మాట వాస్తవమే కానీ అవి ఎన్ని లారీలు ఉన్నాయని నాకు తెలియదు....ఎక్కడి నుంచి వస్తున్నాయో కూడా తెలియదని సమాధానం ఇచ్చారు. మరొక అధికారి వివరణ కోరగా, ఒకటి కర్ణాటక నుంచి మరొకటి చత్తీస్ గర్ నుంచి వచ్చాయని, వాటికి సరైన పత్రాలు లేకపోవడంతో స్థలం సరిపోలేదని బయట ఉంచామన్నారు. ఇలా ఒక్కొక్కరు పొంతనలేని విధంగా సమాధానాలు చెప్పడంతో ప్రతి ఒక్కరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం మూలంగా లెక అధికారులే కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి.కలపతో ఉన్న మూడు లారీలను బంజార చెక్ పోస్ట్ నుంచి పాల్వంచకు తరలించడం వెనుక అసలు కారణమేంటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమ ఆధీనంలోనే ఉంచి తర్వాత వారికి అడిగినంత సొమ్ము ముట్ట చెప్పడంతో వదిలేసి ఉంటారా? లేక అధికారులే దగ్గరుండి రాష్ట్రాలు దాటించారా.అని జిల్లా ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి సురేష్‌ను వివరణ కోరగా, కేసు నమోదు కాలేదని, పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని చెక్ చేసుకొని ఎంక్వయిరీ చేసి వదిలేశామని చెప్పారు.దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో అని ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## అకాల వర్షంతో రైతు అవస్థలు

- **తడిసిన పత్తి చేను పరిశీలించిన**
- **ఏఐకెయంఎస్ నాయకులు భుక్య హర్జా**




**టేకులపల్లి, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** ఎడతెరిపి లేని వర్షాల వల్ల రైతులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారని ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భుక్య హర్జా పేర్కొన్నారు. బుధవారం టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సామ్య తండాలో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని ఈ పంటను కొనుగోలు ఎవ్వరు చేసిన కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని వారు అన్నారు. తెలిసిన పంటను ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధంగా అయినా రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్, మాజీ సర్పంచ్ భుక్య కీర్య,రామకోటి, హరిచంద్, వెంకా,జయరాం,అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ

- జీఎం పర్సనల్ కిరణ్ కుమార్



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 5 –ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ అండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ – సిఎంపిఎఫ్ఓ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నామని, ఇందులో భాగముగా సిఎంపిఎఫ్ఓ పెన్షన్ పొందే మరియు సిపిఆర్ఎంఎస్ కార్డులు గల సింగరేణి మాజీ ఉద్యోగుల కొరకు కార్పొరేట్ ఏరియాలో గురువారం నాడు ఉదయం 10.30 గంటలకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను నిర్వహిస్తామని కావున ఈ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగపరచుకోవాలని జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లకు విచ్చేసే సిఎంపిఎఫ్ఓ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఉదయం 10.30 గంటల లోగా భార్య భర్తల ఇరువురి ఆధార్ కార్డు జిరాక్స్, సిఎంపిఎఫ్ఓ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారుల మొబైల్ ఫోన్ (ఓటిపి కొరకు), పెన్షన్ పేమెంట్ ఆర్డర్/ సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్ జిరాక్స్ లు, బ్యాంక్అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ ధృవ పత్రాలను తమ వెంట తీసుకురాగలరు.

## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం





**భద్రాచలం, నవంబర్ 5,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి బుధవారంను పురస్కరించుకొని అంతరాయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలోస్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా రామాలయంకు భక్తులు పోటెత్తడంతో క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి, అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా చిత్రకూట మండపంలో నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తెల్లవారుజామున 4 గంటలకు ఆలయం తెరిచినప్పటి నుంచి మధ్యాహ్నం వరకు క్యూలైన్లలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. అలాగే దేవస్థానం అనుబంధ ఆలయమైన శివాలయంలో సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తుల్జా భవాని జాతర ఏర్పాటుకు స్థలం, నిధులు కేటాయించాలి

- వైరా ఎమ్మెల్యేను కలిసిన భద్రాద్రి బంజారా సంఘాల జేఏసీ ప్రతినిధులు





**కొత్తగూడెం, నవంబర్ 5, (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాల ఆరాధ్య దైవాలు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవానుల జాతర నిర్వహణకు తగిన స్థలం, నిధులు కేటాయించాలని బంజారా సంఘాల జేఏసీ ప్రతినిధులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను వినతించారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో బంజారా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సాధులు, వివిధ సంఘాల నాయకులు, పార్టీ ప్రతినిధులు, మొత్తం 50 మందికిపైగా నాయకులు ఎమ్మెల్యే రాందాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటి వరకు బంజారాల ఆరాధ్య దైవాల ఆలయాలు, జాతర స్థలాలు లేవు. దీనివల్ల ప్రతి సంవత్సరం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బంజారాలు కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు ప్రభుత్వం బంజారాల భావోద్వేగాలకు గౌరవం ఇచ్చేలా స్థలాన్ని కేటాయించి జాతర నిర్వహణకు నిధులు కేటాయించాలి అని అభ్యర్థించారు. జేఏసీ ప్రతినిధులు గతంలో రేగళ్ల ప్రాంతంలో కేటాయించిన స్థలం ఆలయ నిర్మాణానికి ఉపయోగపడలేదని, ఇప్పుడు అన్ని అనుమతులతో కొత్త స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలి అని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.., బంజారాల ఆరాధ్య దైవాల ఆలయ నిర్మాణం, జాతర ఏర్పాటుపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా పెద్దలతో మాట్లాడతాను. అవసరమైన స్థలం, నిధులు, సౌకర్యాల కోసం కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. తదనంతరం జేఏసీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కూడా కలిసి భద్రాద్రి జిల్లాలో బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తుల్జా భవాని జాతర ఏర్పాటుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదంబ సేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు, సాధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూనావత్ శంకర్, బిచ్చ సాధు, వస్రాం సాధు, బంజారా భవన్ పాల్వంచ కమిటీ నాయకులు భూక్య చందు, బానోత్ రాము, జిల్లా జేఏసీ నాయకులు ధరావత్ కాన్షీరాం, బానోత్ రమేష్, డాక్టర్ వెంకట్, జాటోత్ భరత్, టీఎస్‌టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మోహన్, సపావత్ బాలకృష్ణ, జర్పుల బిక్కులాల్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాళోత్ శివ నాయక్, ధరావత్ కృష్ణ, ఎల్‌హెచ్‌పి ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ కేశవ్ నాయక్, గుగులోత్ మోహన్ నాయక్, భూక్య రాందాస్ రాథోడ్, బానోత్ చందర్ నాయక్, బానోత్ లాల్‌సింగ్ నాయక్, గుగులోత్ భద్రు నాయక్, బానోత్ దుర్గాప్రసాద్, బోడ గణేష్, గుగులోత్ కోటి, బానోత్ రాము, బానోత్ నాగేశ్వరరావు, బానోత్ రమేష్, బానోత్ రాందాస్, ధరావత్ వెంకన్న, మూడ్ జయరాం నాయక్, మాళోత్ గాంధీ నాయక్, మాళోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరులకి మరణం లేదు, ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా నిలుస్తారు

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్




**టేకులపల్లి,నవంబర్05, ప్రజాజ్యోతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నవంబర్ 1నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి నిర్వహించే సభలో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి చర్ప కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలోని కాచనపల్లి అమరవీరుల స్తూపం వద్ద మండల నాయకులు సూరేపల్లి వెంకటేశ్వర్లు చేతులు మీదుగా జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, హాజరై మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ,వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని వారు పిలుపు నిచ్చారు. అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను క్రూకటి వేళ్ళతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేక మంది విప్లవ వీర కిశోరాలు నేలరాలేరని,వారి త్యాగాలను వెలకట్టలేనిమని నూతన సమాజం కోసం అమరులు చూపిన త్యాగాల బాటలో పునరక్కీతం కావాలని వారు అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టేన చరిత్ర విప్లవకారులదని,వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి తరిమిల నాగిరెడ్డి కొల్లా వెంకయ్య, మజుందార్ వీరితో పాటు కాచనపల్లిలో ఐదుగురు కామ్రేడ్స్ అనేక మంది మెరికల్ లాంటి కామ్రేడ్స్ నక్సల్ బరి శ్రీకాకుళం మూషహరి గోదావరి లోయ ప్రతిఘటన అనేక పోరాటాలలో అసువులొడ్డి అమరులయ్యారని అన్నారు. అమరుల త్యాగాలను పునికి పుచ్చుకొని,వారి ఆశయ సాధనలోప్రయాణించాలని,అప్పుడు మాత్రమే వారికి నిజమైన వారసులుగా ఉంటామని గుర్తుచేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలో త్యాగాలతో అమరులైన విప్లవ వీరులు ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా వెలుగొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మీసాల రాములు, మోకాళ్ళ ప్రసాద్, చర్ప వెంకటేష్, పునికిపాటి ప్రభాకర్,చర్ప పెత్రు, వట్టం సీతారాములు,చర్ప నారాయణ,కుంపటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



**టేకులపల్లి, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, బ్రహ్మంగారి గుడిలో కార్తీక పౌర్ణమి సందర్భంగ భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోదండ రామాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచార్యులు శ్రీ రంగం అజయ్ సాయి చక్రి, విజయ్ సాయి చక్రి లు వేదమంత్రాలతో భక్తులచే సామూహిక శ్రీ శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మంగారి గుడిలో పండితులు ఎం. పవన్ కుమార్ వారు భక్తులతో సామూహిక సత్య నారా యణ స్వామి వ్రతాన్ని జరిపించి భక్తులకు పండితులు సత్యనారాయణ స్వామి యొక్క కథ వివరించి, సత్యనారాయణ ప్రసాదాన్ని పంచిపెట్టి స్వామివారి కృపాకటాక్షములు పొందేలా చేశారు. భక్తులు ఆలయాల్లో బారులు దిరారు. ఆలయాల్లో కార్తీకదీపలు వెలిగించి, పుట్టలో పాలు పోసి, మహిళా భక్తులు పూజలు, విశేష యజ్ఞ యాగాధలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల్లో మెరిసిన విద్యార్థులు

- **జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఇద్దరు**



**భద్రాచలం, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** డోర్నకల్ లో జరిగిన 69వ రాష్ట్రస్థాయి పాఠశాల స్థాయి క్రీడల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థులు మెరిసారు. దుమ్ముగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల మాజీ విద్యార్థులు అండర్-17 బాలుర విభాగంలో పాల్గొని 2 బంగారు, 1 వెండి, 1 కాంస్య పతకాలను సాధించారు. ధనుష్, బి. నౌషిక్ బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. వీరిద్దరు ప్రస్తుతం లిటిల్ ఫ్లవర్ కాలేజ్, త్రివేణి స్కూల్ భద్రాచలం లో చదువుతున్నారు. పొడకలపల్లి ఆశ్రిత్ దివాకర్ వెండి పతకాన్ని సాధించగా, ప్రస్తుతం జడ్పీ హై స్కూల్ లో చదువుతున్నారు. ముఖ్యంగా ధనుష్, నౌషిక్ ఆరుణాచల్ ప్రదేశ్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారు. వారిని మండల విద్యా అధికారి సున్నం సమ్మయ్య అభినందించారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు







**గుండాల, నవంబర్ 5, ప్రజాజ్యోతి :** కార్తీక పౌర్ణమి సందర్భంగా రామాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు బుధవారం మండల కేంద్రంలోని రామాలయంలో దీపాలతో శంకు చక్ర నామాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు రామాలయం మహాలక్ష్మమ్మ అమ్మవారి గుడి వద్ద మహిళలు దీపాలు వెలిగించారు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దీపాలతో గుడిని అలంకరించారు ఈ కార్యక్రమంలో మహిళలు అయ్యప్పలు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం





**చర్ల, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో కార్తీక మాసం రెండవ మంగళ వారాన్ని పురస్కరించుకొని లింగాపురం పాడు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో చర్ల మండల ధర్మ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలిసా పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు. వందలాది భక్తుల నడుమ లింగాపురం పాడు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం రామ నామ కీర్తనలతో మారు మ్రోగింది . హనుమాన్ చాలీసా పారాయణానికి విచ్చేసిన భక్తులకు చర్ల వికాస తరంగిణి వారు భగవద్గీత పుస్తకాలను అందజేశారు. అనంతరం దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పరిటాల శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుమారులు పరిటాల సంతోష్ కుమార్ ( యువ న్యాయవాది ) సాయి మురళీలు ప్యాన్ ను వితరణ గా అందజేశారు. యువ న్యాయవాది సంతోష్ కుమార్ అతి పిన్న వయసులోనే సమాజ సేవ చేస్తూ నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడని ఆలయ కమిటీ సభ్యులు సాధం లోకనాథం పోలిశెట్టి వినోద్ ముత్యాల నవీన్ రావుల సంపత్ సాదం శ్రీను కొండేటి సతీష్ రావుల బోయిన దామోదర బాబు మెతుకుల మల్లికార్జున్ పరిటాల కృష్ణ ఆలం శివాజీ లు ప్రశంస జల్లులతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దల్లి సత్యనారాయణ రెడ్డి, గోరింట్ల వెంకటేశ్వరరావు, బొంతు రాజ్యలక్ష్మి, మీసాల సరస్వతి, తాళ్లూరి వరలక్ష్మి, శేశెట్టి మంజుల, తోటపల్లి చంద్రకళ, మేరుగు విజయ, బొజ్జ రాధిక, గుమ్మల నరసింహారావు, వెంకటలక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు .

# కార్తీక సోమవారం.... ఆలయాల్లో ఆధ్యాత్మికశోభ







**భద్రాచలం, నవంబరు 5, ప్రజాజ్యోతి :** కార్తీక సోమవారం సందర్భంగా భద్రాచలం శివనామ స్మరణతో మారుమోగింది. పవిత్ర గోదావరి నదిలో వేకువ జాము నుంచే భక్తులు స్నానాలు చేసి గోదావరి నదిలో దీపాలను వదిలారు. అలాగే పసుపు ముద్దలతో గౌరమ్మలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని శివాలయాలన్ని ఆధ్యాత్మికశోభతో నిండిపోయాయి. తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులు తరలిరావడంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. రామాలయంలోసైతం కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు.

# విద్యతోనే భవిష్యత్తు పురోగతి

- **వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్**




**చర్ల, నవంబర్ 05 ( ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో బుధవారం వనవాసీ కళ్యాణ పరిషత్ కు చర్లకు చెందిన రైతు కొత్తపల్లి సుభాష్ చంద్రబోస్ – నాగమణి దంపతులు వారి కుటుంబ సభ్యులయిన ఉప్పులూరి సత్యం – ఉప్పులూరి వీర వెంకట లక్ష్మి దంపతులు, శ్రీహరి, కృష్ణార్జున్ రావుల జ్ఞాపకార్థం వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యంతో పాటు విద్యార్థులకు భోజనం, పండ్లు, స్వీట్స్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్దులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువులపైనే శ్రద్ద వహించాలని విజ్ఞప్తి చేసారు. చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, చదువుకొని ఉద్యోగం సాదించిన వారు ఉన్నత స్థితిలో ఉన్నారని, ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని సుస్దిరం చేసుకోవాలని సూచించారు. వనవాసీ కళ్యాణ పరిషత్ సంస్థాపన గిరిజన విద్యార్దుల అభ్యున్నతి కొరకే ఉన్నదన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని క్రమశిక్షణతో మెలగి సంస్దకు పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్దులకు దాతల సహకారం సైతం మరువలేనిదని అన్నారు. సంస్దకు ప్రభుత్వాల నుండి ఎటువంటి ఆదాయం సమకూరదని, కేవలం దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నామని, ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుని దాతలు సహకారమందించడం శుభపరినామమని పేర్కొన్నారు. విద్యార్దులు దాతల నమ్మకానికి అనుగుణంగా విద్యనభ్యసించి జీవితంలో స్దిరపడాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, కొమరం భీం విద్యార్ధి నిలయం అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగి కార్ రాంలక్ష్మణ్, ఉప కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, లవన్ కుమార్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా మా ఇంటిని స్వాధీనం చేసుకున్నారు....

- **నాకు న్యాయం చేయండి.**



**ఇల్లందు, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** వృత్తి రీత్యా కుటుంబ సమేతంగా మేము వేరే ప్రాంతంలో నివాసం నుండి పదవి విరమణ పొందిన అనంతరం మా స్వస్థలమైన ఇల్లందు కు వచ్చి మా ఇంటిని బాగు చేసుకొని నివాసం ఉండాలనుకునే క్రమంలో మా అన్న వేమూరి రామస్వామి ఆయన కుటుంబ సభ్యులు కలిసి దౌర్జన్యంగా మా ఇంట్లో చొరబడి మమ్మల్ని లోనికి రానివ్వటం లేదని తమ్ముడు వేమూరి రామస్వామి ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారి సమస్యను మీడియా ముందు వెలిబుచ్చారు. సింగరేణి ఉద్యోగినైన తాను మా తండ్రి ముత్తయ్య ఇరువురు అన్నదమ్ములైన మాకు రాసి ఇచ్చారని తెలిపారు. ఉద్యోగం రీత్యా మణుగూరు వెళ్లిన తాను పదవి వివరాలను పొంది తిరిగి వచ్చేలోగా పక్కనే ఉన్న అన్న రామస్వామి ఇంటిని తన పేరు రాయించుకొని స్థానికంగా ఉన్న ఇద్దరు వ్యక్తుల సహకారంతో తనపై దౌర్జన్యాలకు పాల్పడుతూ ఇంట్లోకి రానీయకుండా బెదిరిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై తాను స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారు సైతం ఇల్లు తనదేనంటూ చెప్పినప్పటికీ వినకుండా మా వెనక పెద్దపెద్ద వ్యక్తులు ఉన్నారని స్థానికంగా ఉంటున్న ఇద్దరి సహకారంతో ఎమ్మెల్యే అండ తమకుందంటూ బెదిరింపులకు పాల్పడుతుండగా చేసేదేం లేక మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని వాపోయారు. ఇద్దరి పేరు ఒకే విధంగా ఉండడం మూలాన దీన్ని ఆసరాగా చేసుకొని ఇంటిని తన పేరు మీద మార్చుకోవడం జరిగిందని ఆరోపించారు. దీనిపై సంబంధిత అధికారులు పోలీసు అధికారులు జోక్యం చేసుకొని మా ఇంటిని మాకు అప్పగించాలని వేమూరి సుశీల, ప్రశాంత్, సాధన, ఆకాంక్షలు వేడుకున్నారు.

## పోదెంను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



**ఇల్లందు, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ అడ్వైజరి కౌన్సిల్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన డిసిసి అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్యను ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు లు బుధవారం భద్రాచలంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ ఆశీస్సులతో, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పోదెం వీరయ్య మరింతగా కృషి చేయాలని, మరెన్నో పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్ పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరాలపై పోలీసులు దాడి



**టేకులపల్లి, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** మండలంలోని మోట్లగూడెం సమీపంలో కోడి పందాల స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోట్లగూడెం గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం మేరకు బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఆకస్మికంగా బుధవారం తనిఖీ దాడులను నిర్వహించారు. పోలీసులను చూసి అక్కడ ఉన్న ఆరుగురు వ్యక్తులు లో ముగ్గురు పరారీలో ఉన్నారు. మరొక ముగ్గురు కట్టుబడ్డారు అని ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుంచి 2500 రూపాయలు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు నాటు కోళ్లను స్వాధీనపరచుకోవడం జరిగింది అని తెలిపారు. ఆరుగురు వ్యక్తులపై 1. నిట్ట రమేష్( ఆళ్లపల్లి), 2. ఎస్కే సోహెల్ ( ఆళ్లపల్లి ),3. కుంటా ప్రకాష్( ఆళ్లపల్లి ),4.పెండాకాలట్ల ఆనంద్ రావు ( రాయపాడు), 5. కొలగాని కృష్ణ ( మోట్లగూడెం ),6. తాటి జగదీష్( మద్రాస్ తండా )ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బోడు ఎస్సై తెలిపారు.

## అగ్ని ప్రమాదం పూరిల్లు దగ్ధం



**చర్ల, నవంబర్ 05: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం కలివేరు గ్రామపంచాయతీ బట్టిగూడెం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇర్ప నగేష్ పూరిల్లు పూర్తిగా దగ్ధమయింది. నగేష్ సోదరుడు మున్నా ఇంది రమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుండటంతో ఇద్దరూ ఒకే ఇంటిలో ఉంటున్నారు. ఈ క్రమంలో బుధవారం ఇరు కుటుంబాలు పనికి వెళ్లగా ఇంటిలో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వారి ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో రెండు కుటుంబాలకు చెందిన సామాన్లు కాలిపోయి మూడు లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లింది . కట్టుబట్టలతో మిగిలిన తమను ఆదుకోవాలని నగేష్, మున్నాలు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకై ప్రచారం





**ఇల్లందు, నవంబర్ 5, ప్రజాజ్యోతి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపుకై బుధవారం యూసఫ్ గూడా ఇంచార్జ్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు బిఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భానోత్ హరి ప్రియ నాయక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తథ్యమన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, చేసిన పనులు చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పతనం ఖాయమని జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే భారీ మెజార్టీతో ఘనవిజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని, ప్రజలంతా ఇప్పుడు అసలైన మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ విజయ దంకా జూబ్లీహిల్స్ నుంచే మొదలవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవి లాల్ నాయక్, గిన్నారపు రాజేష్, కొంటూ రవికాంత్, శ్యామ్, వార రమేష్, భూక్యా సురేష్ నాయక్, ఇంతియాజ్, షేక్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సందోహంతో శివాలయాలు





**చర్ల, నవంబర్ 05 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి తెల్లవారుజామునే మండలంలోని భక్తులందరూ శివాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు . శివాలయానికి వచ్చిన భక్తులందరూ 365 వత్తులతో, ఉసిరికాయతో ఒత్తిని వెలిగించి ఆ పరమశివుని అనుగ్రహానికి పొందేందుకు కార్తీక పౌర్ణమి రోజున శ్రద్ధగా పూజలు నిర్వహించారు.చర్ల మండలంలోని పాత చర్లలోని ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం ,తేగడలోని వీరభద్రస్వామి దేవాలయాలలో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి . శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు ఇతర పూజా క్రతువులను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి ఎంతో విశిష్టమైనదని ఆ పరమశివునికి ఎంతో ఇష్టమైన రోజు అని ఈరోజున భక్తులందరూ 365 వత్తులతో తమ కోరికలు నెరవేర్చేందుకు తమని చల్లగా చూడటానికి ఆ పరమశివుని అనుగ్రహం పొందేందుకు భక్తిశ్రద్ధలతో పూజిస్తారని కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజున 365 ఒత్తులతో దీపారాధన చేసినట్లయితే సంవత్సరం మొత్తం దీపారాధన చేసిన ఫలితం దక్కుతుందని భక్తులందరూ ఈ విధముగా దీపారాధన చేసి స్వామివారిని వేడుకుంటారని అన్నారు. కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం వేళ జ్వాలా తోరణం కార్యక్రమం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని ఈ జ్వాలా తోరణం గడ్డి దర్భతో తయారుచేసి జ్వాలా తోరణం కింద నుంచి పరమశివుడు దాటుతారని ఆ పరమశివునితో పాటు భక్తులు కూడా జ్వాలా తోరణం కింద నుంచి దాటుతారని ఆ విధముగా దాటినట్లయితే వారు చేసిన పాపకర్మలు తొలగిపోయి పుణ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసంతో ఆనవాయిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారని అన్నారు.

**నాగులమ్మ తల్లి గుడి వద్ద భక్తుల పూజలు:**

కార్తీక పౌర్ణమి రోజున మండలంలోని నాగులమ్మ తల్లి గుడి వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగేంద్ర స్వామికి పుట్టలో పాలు ప్రసాదాలను నైవేద్యాలను సమర్పించారు .ఎవరైతే నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయలేదో వారు కార్తీక పౌర్ణమి రోజున అందరూ పుట్టలో పాలు పోసి ఆ నాగేంద్ర స్వామి యొక్క అనుగ్రహాన్ని పొందుటకు ఈ విధంగా పూజలు చేస్తారు . నాగులమ్మ తల్లి గుడి వద్ద భక్తజన సందోహంతో పుట్టలో భక్తులందరూ పాలు కోడిగుడ్లు నైవేద్యాలతో గుడి వద్ద భక్తిశ్రద్ధలతో ఆ నాగేంద్ర స్వామికి పూజలు చేసి తమను అనుగ్రహించవలసిందిగా కోరుకోవడం జరిగినది.

## ఘనంగా ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభం

- ఆడమ్స్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో విద్యార్థుల క్రీడా ఉత్సవం.





**పాల్వంచ (రూరల్ ),నవంబర్ 5 (ప్రజా జ్యోతి ):** పాల్వంచ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహించిన క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.స్థానిక ఆడమ్స్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మండల విద్యా అధికారి (ఎంఈఓ) శ్రీ రామమూర్తి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభంలో వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు మార్చ్ పాస్ట్ నిర్వహించి,తమ సమన్వయ కదలికలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఎంఈఓ రామమూర్తి మాట్లాడుతూ "విద్యార్థులు ఉల్లాసంగా,ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటేనే మానసికంగా,శారీరకంగా అభివృద్ధి చెంది విద్యలోనూ రాణిస్తారు" అని తెలిపారు.ఈ క్రీడా ఉత్సవంలో పాల్వంచలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ముఖ్యంగా క్రికెట్ , కబడ్డీ,కోకో వంటి క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.క్రీడా పోటీల్లో పాఠశాల యాజమాన్య సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు.

## ఛలో ఢిల్లీ.... లంబాడీలపై కుట్రలకు వ్యతిరేకంగా గిరిజన విద్యార్థి సంఘం పిలుపు.



**పాల్వంచ (రూరల్),నవంబర్ 5(ప్రజా జ్యోతి):** "ఛలో న్యూ ఢిల్లీ" నినాదాలతో గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసనకు పిలుపు ఇచ్చారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కుట్రలు,కుతంత్రాలు,అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు,సోయం బాబురావులపై వెంటనే చర్యలు తీసుకోవాలని,వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇస్లావత్ అనిల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన న్యూ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ముందు నిరసన ధర్నా, వినతి పత్రం సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హె పీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ కుమార్ నాయక్,మండల అధ్యక్షుడు రాంబాబు నాయక్, కార్యదర్శి సురేష్ నాయక్, జిల్లా నాయకులు ఇస్లావత్ కిషోర్ నాయక్, రాములు నాయక్, శేఖరం బంజారా ఎల్ హె పీస్ నాయకులు సందీప్ నాయక్, ప్రదీప్ నాయక్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

- భక్తులతో కిటకిటలాడిన క్షైవక్షేత్రాలు
- తెల్లవారుజాము నుంచి ప్రమిదల్లో పూజలు.





**జూలూరుపాడు సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి** కార్తీక మాసంలో బుధవారం చంద్రుడు సంపూర్ణంగా కనిపించడంతో కార్తీక పౌర్ణమి పూజలు చేసేందుకు మహిళలు పెద్ద ఎత్తున క్షయక్షేత్రాలకు చేరుకున్నారు. తెల్లవారుజాము నుంచి క్షయక్షేత్రాలు కిటకిటలాడాయి భక్తులు తమ వెంట ప్రమిదలు వత్తులు తీసుకొని వచ్చి శివాలయాల్లో ఘనంగా పూజలు జరిపించారు ప్రతి సమేతంగా పూజల్లో పాల్గొన్నారు మండల పరిధిలో ఉన్న పాపకొల్లు శివాలయం అతి ప్రాచీనమైనది కావడంతో ప్రజలు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా పూజా కార్యక్రమాలు జరిపేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ఆలయంలో నవగ్రహాలు పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహంతో పాటు. రాధాకృష్ణ విగ్రహాల సైతం ఉండడంతో పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ పూజారి మధు శర్మ భక్తులకు అర్చన కార్యక్రమాలను జరిపించారు. పౌర్ణమి కావడంతో ఉదయం తో పాటు సాయంత్రం కూడా ఆలయాలు కిటకిటలాడాయి. కొందరు పౌర్ణమి సందర్భంగా పుట్టలకు పాలు ఫలహారాలను కూడా సమర్పించడం జరిగింది

# దమ్మపేటలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

- ఆలయాలు భక్తులతో కిటకిట – దీపాల కాంతులతో దేవాలయాల వెలుగుల హరివిల్లు



**దమ్మపేట, నవంబర్ 5 (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండల పరిధిలో భక్తులు కార్తీక పౌర్ణమి పర్వదినం వేడుకలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఉదయం మొదలు సాయంత్రం వరకు మండలంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దమ్మపేటలోని శివాలయం, వేణుగోపాల స్వామి దేవాలయం, గాయత్రీ దేవి మందిరం, ముష్టిబండలోని శ్రీ మల్లేశ్వర స్వామి గట్టు, మండలపల్లి రామాలయం ,సాయి బాబా ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పవిత్ర కార్తీక మాసంలో చివరి పౌర్ణమి కావడంతో భక్తులు తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి, దేవాలయ దర్శనాలతో ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయారు. మహిళలు ఇంటి ముందర, ఆలయ ప్రాంగణాల్లో దీపాలు వెలిగించి, దీపదానం చేసి భక్తి భావంతో ప్రార్థనలు చేశారు. ప్రతి ఇంటి ముందు వెలిగిన దీపాలతో గ్రామాలు, వీధులు కాంతులీనంగా మారాయి. సాయంత్రం వేళ అన్ని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు శివనామ స్మరణ, హరినామసంకీర్తనలు తో ఉత్సాహంగా పాల్గొన్నారు . కార్తీక పౌర్ణమి సందర్భముగా శివాలయాలలో భక్తులు వత్తులతో దీపారాధన చేసి ఆ పరమ శివుని ఆశీస్సుల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, పోలీసులు, గ్రామస్థులు, వలంటీర్లు భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చక్కని ఏర్పాట్లు చేశారు. కార్తీక దీపాల కాంతులతో దమ్మపేట పట్టణం, పరిసర గ్రామాలు వెలుగుల హరివిల్లు దాల్చి ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయాయి.






## కార్తీక పౌర్ణమి ఉత్సవాలతో సందడిగా మల్లికార్జున ఆలయం

- జ్వాలాతోరణం, గంగాహారతి భక్తులను ఆకట్టుకున్నాయి



**అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 5, ప్రజా జ్యోతి:** కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు తరలి వచ్చి శివసేవలో పాల్గొన్నారు. దేవాలయాన్ని పుష్పాలతో, విద్యుద్దీపాలతో అలంకరించగా "ఓం నమశ్శివాయ" నినాదాలతో ప్రాంతమంతా మార్మోగిపోయింది. భక్తులు భగవంతుని నామస్మరణతో మునిగిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేక రుద్రాభిషేకాలు, హోమాలు, భజనలు నిర్వహించగా మహిళా భక్తులు 365 దీపాలు వెలిగించి భక్తి దీప్తిని మరింత పెంచారు. సాయంత్రం జరిగిన జ్వాలాతోరణం, గంగాహారతి భక్తులను ఆకట్టుకున్నాయి. ఆ దీపాల కాంతుల్లో దేవాలయ ప్రాంగణం క్షణం పాటు కైలాసంలా మెరిసిపోయింది. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి తలవంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్,సిఐ శ్రీలక్ష్మి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి విభాగం దగ్గరుండి పర్యవేక్షణ చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఉత్సవాల విజయవంతానికి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణచంద్రావు, ఈవో పి.వి. రమణ పర్యవేక్షణలో సేవకులు, అయ్యప్ప స్వాములు, యువకులు చురుకుగా సహకరించారు. రాత్రి వేళ దీపాల కాంతులతో దేవాలయం ఆధ్యాత్మికమయంగా వెలిగిపోయింది. భక్తులు కైలాసదర్శనం చేసిన భావనతో ఆనందాశ్రువులు పెట్టుకున్నారు. "హర హర మహాదేవా" నినాదాలతో గాలి మార్మోగిపోయింది. కార్తీక పౌర్ణమి ఆరాధనలతో అన్నపురెడ్డిపల్లి మల్లికార్జున ఆలయం చుట్టూ నిజమైన దేవాలయ సౌందర్యం విరాజిల్లింది.

## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



**పాల్వంచ(రూరల్), నవంబర్ 5 (ప్రజాజ్యోతి):** కార్తీక మాసం సందర్భంగా బుధువారం నాడు పాల్వంచ మండల, పరిసర ప్రాంతాల భక్తులు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే మహిళలు ప్రమిదలు, వత్తులు, పూలు చేస్తూ ఆలయాలకు చేరుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## రజాక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 5 – ప్రజా జ్యోతి:** ఖమ్మం శరత్ మాక్సివిజన్, హైదరాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో రాజ్ మహమ్మద్ జాన్ బి స్వచ్ఛంద సేవా సంస్థ రజాక్ సారథ్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో కంటి సమస్యలు, గుండె, ఈసిజి జనరల్ మెడిసిన్, బోన్ డేన్సిటీ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ క్యాంపు ధ్వారా 10 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం తరలించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన టెస్టులు చేయించుకోవడానికి, ఈ అవకాశం కల్పించిన రాజ్ మహమ్మద్ జాన్ బి స్వచ్ఛంద సేవా సంస్థకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ రజాక్, స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ పాషా జునైద్, కొమరయ్య, పంచాయితీ సెక్రటరీ రోహిణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న, లక్ష్మణ్,ఉపేందర్, వీరభద్రం, రామ్మూర్తి, వెంకటేష్, కళ్యాణ్,టీ వెంకన్న, సంపత్, వెంకటేశ్వర్లు, పెద్ది రాజు, మారేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గరీబుపేట, జడ్పీస్ హైస్కూల్ హేచ్.ఎం లీల , స్టాఫ్ కీ ప్రత్యకమైన ధన్యవాదము తెలియజేయడం జరిగింది.